www.siddipetpower.com

# సిద్ధిపేట పవర్

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలుగు రాష్ట్రాల నుండి విడుదలవుతున్న సంచలన సమాచార దినపత్రిక 'సిద్ధిపేట పవర్' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్ లు ఆర్సి ఇంచార్జ్ లు కావలెను

ఆసక్తి ఉన్నవారు వెంటనే సంప్రదించండి

ఫోన్: 9866338848

సంపుటి: 01 | సంచిక: 17 | హైదరాబాద్ | ఆదివారం | 06-04-2025 | పేజీలు: 04

## మైనారిటీలపై కాంగ్రెస్ కపట ప్రేమ..

### వక్ఫ్ బోర్డు బిల్లుపై పార్లమెంటులో చర్చ

రాహుల్ గాంధీ వెన్నుచూపారన్న కవిత

రాహుల్ గాంధీ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్న

సోనియా గాంధీ పార్లమెంట్‌కే రాలేదని విమర్శ



2

## హైదరాబాద్‌లో జోరుగా డ్రగ్స్ వ్యాపారం..

ముంబై సాఫ్ట్ వేర్ కంపెనీల పని చేసిన తేజస్

అక్కడకే డ్రగ్స్ తీసుకోవడం అలవాటు

తేజస్ కట్టాకు అమెరికా పౌరసత్వం

తాజాగా హైదరాబాద్‌లో డ్రగ్స్ అమ్మకం

పక్కా సమాచారంతో పట్టుకున్న పోలీసులు



2



2

## అదే సరైన జడ్జిమెంట్

నా భార్యను ఎన్‌కౌంటర్ చేయండి.. అదే సరైన న్యాయం

పిల్లలకు విషం పెట్టి చంపి

తాను ఆత్మహత్యయత్నం నాటకం ఆడింది

పిల్లలు చనిపోయారని చెప్పే..

నా భార్య కంటి నుంచి చుక్క నీరు కూడా రాలేదు

కాంగ్రెస్ ఎంత చెప్పినా

## అవి మోడీ బియ్యమే

**దళితులపై కాంగ్రెస్ నిజ స్వరూపాన్ని చాటుతోంది**

ప్రధాని మోడీ బియ్యం పంపిణీకి ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు ఖర్చు పెడుతున్నారు

మోడీ బియ్యం కోసం ప్రజలు బారులు తీరాల్సిన పరిస్థితి వచ్చింది

కాస్త విజ్ఞతతో వ్యవహరించాలి :కేంద్ర మంత్రి బండి సంజయ్ కామెంట్



2

## కేటీఆర్ మాటలపై క్యాడర్ చర్చలు..?

బీఆర్ఎస్ హామీల వెనుక రాజకీయ వ్యూహం

హెచ్‌సీయూ భూములపై కేటీఆర్ దృష్టి

తెర పైకి తెలంగాణ తల్లి విగ్రహం, లగచర్ల భూముల అంశం




2



మార్చి 2026 నాటికి దేశంలో

### మావోయిస్టులు లేకుండా చేస్తాం..

మావోయిస్టులు లొంగిపోవాలని సూచన

2

## "2000 ఎకరాల్లో ఎకో పార్క్"..

కంచ గచ్చిబౌలి భూములపై మంత్రులు కీలక ప్రతిపాదన..

అతి పెద్ద ఎకో పార్క్ ఏర్పాటు చేయాలని సూచన

400 ఎకరాలతో పాటు మరో 1600 సేకరించాలని సూచన

2000 ఎకరాల్లో ప్రపంచస్థాయి ఎకో పార్క్ రాజీవ్ పార్క్‌గా పేరు పెట్టాలని ప్రతిపాదన



2




"వక్ఫ్ బిల్లు"ను ఛాలెంజ్ చేస్తూ

## సుప్రీంకోర్టుకు ఆప్ ఎమ్మెల్యే..

- వక్ఫ్ బిల్లుపై సుప్రీంకోర్టులో మరో పిటిషన్..
- సుప్రీంని ఆశ్రయించిన ఆప్ ఎమ్మెల్యే అమనతుల్లా ఖాన్..
- ఇప్పటికే అసదుద్దీన్ ఓవైసీతో, కాంగ్రెస్ ఎమ్మెల్యే పిటిషన్లు..

2

## కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు మజ్లిస్‌కు బానిసలు.. ఇదే నిదర్శనం!



హైదరాబాద్ ను రక్షించుకోవాల్సిన అవసరం ఉంది

హైద్రాబాద్ ను మజ్లిస్ పార్టీ కి అప్పగించారు

మజ్లిస్ పార్టీ కి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు

2

ఆదిలాబాద్‌లో విమానాశ్రయం ఏర్పాటుకు

## మరో ముందడుగు

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవకు సానుకూల ఫలితం
- వాయుసేన, పౌర విమానయాన సేవలకు పచ్చజెండా
- ప్రధాని, రక్షణమంత్రికి కిషన్‌రెడ్డి కృతజ్ఞతలు

కోడ్ వర్డ్స్, సీక్రెట్ గ్రూప్స్.. బెట్టింగ్ మాఫియా

## కొత్త ప్లాన్

- వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్‌లో కోడ్ లాంగ్వేజ్‌లో బెట్టింగ్ మాఫియా
- పోలీసుల నిఘా, స్పెషల్ టీంల ఏర్పాట్లతోనూ బెట్టింగ్ ఆగడం లేదు



2

# కేటీఆర్ మాటలపై క్యాడర్ చర్చలు..?

- బీఆర్ఎస్ హామీల వెనుక రాజకీయ వ్యూహం
- హెచ్సీయూ భూములపై కేటీఆర్ దృష్టి
- తెరపైకి తెలంగాణ తల్లి విగ్రహం, లగచర్ల భూముల అంశం

**హైదరాబాద్ ఏప్రిల్ 05(సిద్దిపేట పవర్):**

ఎన్నికలకు ఇంకా చాలా కాలం ఉంది. ఎన్నికల్లో గెలుస్తామో లేదో కూడా తెలియదు. కానీ ప్రతిపక్షంలో ఉన్న ఈ పార్టీ హామీల మీద హామీలు గుప్పిస్తుంది. అధికారంలోకి వస్తే తాము ఇది చేస్తాం అది చేస్తామంటూ చెబుతోంది. ఇలా హామీలు ఇవ్వడం వెనుక బలమైన కారణాలు ఉన్నాయా లేదా క్యాడర్లో కాన్ఫిడెన్స్ కోసమే ఈ హామీలు ఇస్తున్నారా…?

పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చింది. ప్రతిపక్షంలో ఉన్నారు కాబట్టి జనాల సమస్యలను ఏకరవు పెడుతూ పబ్లిక్ లోకి వెళ్తుంది.. జనాల సమస్యలను ఏకరువు పెడుతూనే పార్టీని కూడా బలోపేతం చేసే దిశగా వెళుతుంది బి ఆర్ ఎస్. అందుకోసమే పార్టీ క్యాడర్ కు కాన్ఫిడెన్స్ ఇచ్చే మాటలు చెబుతున్నారు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అవకాశం వచ్చినప్పుడల్లా వచ్చే ఎన్నికల తర్వాత చేయబోయే పనుల గురించి బల్ల గుద్ది చెప్తున్నారు. హామీల రూపంలో కాకుండా ఆర్డర్ రూపంలోనే చెప్పేస్తున్నారు కేటీఆర్. పార్టీ మీటింగ్ లైనా మీడియా సమావేశాలైన నిరసన కార్యక్రమాల్లో అయినా కేటీఆర్ ఇప్పుడు కాన్ఫిడెంట్ గా కొన్ని మాటలు చెబుతున్నారు. ఆయన చెప్పే మాటలన్నీ ఇప్పుడు కేడర్ లో ఇటు జనాల్లో చర్చనీయాంశ అంశాలుగా మారాయి.

ప్రధానంగా ఇప్పుడు చర్చ జరుగుతున్న hcu భూముల విషయంలో కేటీఆర్ గురువారం జరిగిన మీడియా సమక్షంలో ఓ మాట చెప్పారు. hcu భూములు సంబంధించి కెసిఆర్ నిర్ణయం తీసుకున్నారని ఆ విషయం తను ఇప్పుడు చెబుతున్నానంటూ ప్రకటించారు. తాము అధికారంలోకి రాగానే ఆ 400 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుంటామని అది పబ్లిక్ కి ఉపయోగపడే విధంగా ఎకో పార్క్ చేస్తామని ప్రకటించారు కేటీఆర్. అంతటితో ఆగకుండా ఈ భూముల వేలంలో ఎవరు కూడా పాల్గొన కూడదు అంటూ హెచ్చరించారు. ఎవరైనా భూముల వేలంలో పాల్గొని ఆ భూమి దక్కించుకున్న సరే..తమ అధికారంలోకి రాగానే అది లాక్కుంటామని కుండబద్దలు కొట్టారు కేటీఆర్. ఇది మాత్రమే కాకుండా గతంలో లగచర్ల భూముల విషయంలో కూడా భూసేకరణ రద్దు చేస్తామని తమ అధికారంలోకి రాగానే వెంటనే ఆ పని చేస్తామంటూ హెచ్చరించారు. అంతకుముందే సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసే అంశం సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుచేసిన అంశంపై కూడా కేటీఆర్ ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. తాము అధికారంలోకి రాగానే ఇప్పుడు పెట్టిన ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మారుస్తామని చెప్పారు కేటీఆర్. సచివాలయం ముందున్న రాజీవ్ గాంధీ విగ్రహాన్ని గాంధీభవన్ కి పంపిస్తాం అంటూ కూడా కేటీఆర్ చెప్పారు.

ప్రభుత్వం ఏర్పడి సంవత్సరన్నర కూడా దాటలేదు. ప్రతిపక్షంగా గట్టి పాత్ర కూడా బీఆర్ఎస్ పోషించట్లేదని ఒకవైపు విమర్శలు వస్తుంటే మరోవైపు వచ్చేది తమ ప్రభుత్వమే అని.. ఆ ప్రభుత్వంలో ఈ నిర్ణయాలు తీసుకోబోతున్నామంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయంగా చర్చ జరుగుతుంది. పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు బీఆర్ఎస్ చేయలేదు. ఇప్పుడు అధికారంలోకి వస్తే చేస్తామని ఎందుకు చెబుతున్నారు అంటూ రాజకీయ విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే ఇవన్నీ క్యాడర్లో ఉత్సాహం లేపేందుకు కేటీఆర్ మాట్లాడుతున్నారేమో అనుకుంటున్నారు విశ్లేషకులు.

## "వక్ఫ బిల్లు"ను ఛాలెంజ్ చేస్తూ
# సుప్రీంకోర్టుకు ఆప్ ఎమ్మెల్యే..

- వక్ఫ బిల్లుపై సుప్రీంకోర్టులో మరో పిటిషన్..
- సుప్రీంని ఆశ్రయించిన ఆప్ ఎమ్మెల్యే అమనతుల్లా ఖాన్..
- ఇప్పటికే అసదుద్దీన్ ఓవైసీతో, కాంగ్రెస్ ఎమ్మెల్యే పిటిషన్లు..

**నేషనల్‌బ్యూరో ఏప్రిల్ 05(సిద్దిపేట పవర్):**

ఎన్డీయే ప్రభుత్వం తీసుకువచ్చిన చారిత్రాత్మక "వక్ఫ సవరణ బిల్లు2025"ని పార్లమెంట్ ఆమోదించింది. రాష్ట్రపతి సంతకంతో బిల్లు చట్టంగా మారబోతోంది. పార్లమెంట్ లో చర్చ సందర్భంగా బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే పార్టీలు బిల్లుకు మద్దతు పలికాయి. కాంగ్రెస్, ఎస్పీ, ఆప్, ఎంఐఎం, టీఎంసీ వంటి ఇండీ కూటమి పార్టీలు బిల్లుకు వ్యతిరేకంగా ఓటేశాయి. ఎన్డీయే ప్రభుత్వానికి సంఖ్యా బలం ఉండటంతో బిల్లు సులభంగానే పాస్ అయింది.

ఇదిలా ఉంటే, ప్రస్తుతం వక్ఫ బిల్లును వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు అవుతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ ఎంపీ మొహమ్మద్ జావెద్, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. తాజాగా, ఆప్ ఎమ్మెల్యే అమనతుల్లా ఖాన్ కూడా వక్ఫ బిల్లును ఛాలెంజ్ చేస్తూ సుప్రీంకోర్టుని ఆశ్రయించారు.

అమనతుల్లా ఖాన్ తన పిటిషన్‌లో.. ఈ సవరణలు ముస్లింల మతపరమైన, సాంస్కృతిక స్వయంప్రతిపత్తిని తగ్గిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ జోక్యం మైనారిటీలు తమ మతపరమైన, స్వచ్ఛంద సంస్థలను నిర్వహించే హక్కులను దెబ్బతీస్తుందని పిటిషన్‌లో చెప్పారు. అయితే, ఈ చట్టం ముస్లిం మహిళలకు ప్రయోజనం చేకూరుస్తుందని, వక్ఫ ఆస్తుల నిర్వహణలో పారదర్శకతను పెంచుతుందని బీజేపీ చెబుతోంది. వక్ఫ సవరణ బిల్లు రాజ్యాంగ చెల్లుబాటను సవాల్ చేస్తూ, సమానత్వ హక్కు, మతపరమైన వ్యవహారాల నిర్వహణ, మైనారిటీల హక్కులతో సహా ప్రాథమిక హక్కుల్ని ఉల్లంఘిస్తుందని ఆప్ ఎమ్మెల్యే తన వాదనల్ని పిటిషన్‌లో పేర్కొన్నారు.

# "2000 ఎకరాల్లో ఎకో పార్క్"..

**హైదరాబాద్ ఏప్రిల్ 05(సిద్దిపేట పవర్):**

కంచ గచ్చిబౌలి భూములపై సీఎం రేవంత్ రెడ్డికి మంత్రుల కీలక ప్రతిపాదన సమర్పించారు.. ఈ వ్యవహారంపై భేటీ అయిన మంత్రులు.. కంచ గచ్చిబౌలి భూముల్లో అతి పెద్ద ఎకో పార్క్ ఏర్పాటు చేయాలని సూచించారు. బర్డ్ పార్క్, బటర్ ఫ్లై గార్డెన్, తాబేళ్ల పార్క్, ఫ్లవర్ గార్డెన్ ఏర్పాటు, లేక్స్ అండ్ రాక్స్ కు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు.. ప్రభుత్వ భూమి 400 ఎకరాలతో పాటు మరో 1600 ఎకరాలు సేకరించాలని సూచించారు.. రాజీవ్ పార్క్ గా పేరు పెట్టాలని ప్రతిపాదనలో తెలిపారు.. 2000 ఎకరాల్లో ప్రపంచస్థాయి ఎకో పార్క్ ఏర్పాటు చేయాని.. ప్రభుత్వ భూమి 400 ఎకరాల్లోనే కాకుండా హెచ్ సీయూ 1600 ఎకరాలు కలిపి ఏర్పాటు చేయాలన్నారు… ఈ నిర్మాణం హైదరాబాద్ కే తలమానికంగా మారుతుందన్నారు.

మరోవైపు.. హెచ్‌సీయూ భూముల వ్యవహారంపై కాంగ్రెస్ నేతల కీలక భేటీ జరగనుంది. ఈ నేపథ్యంలో నేడు ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ హైదరాబాద్ కు రానున్నారు. సాయంత్రం 5 గంటలకు హెచ్‌సీయూ భూముల విషయంలో ప్రభుత్వం నియమించిన మంత్రి వర్గ కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో సమావేశం కానున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మీనాక్షి నటరాజన్ గాంధీ భవన్‌లో ఎన్ఎస్‌యూఐ నాయకులతో సమావేశం కానున్నారు. ఎలాంటి నిర్ణయం తీసుకోనున్నారో మరి కొన్ని రోజుల్లో తెలిసే అవకాశం ఉంది.

# హైదరాబాద్‌లో జోరుగా డ్రగ్స్ వ్యాపారం..

**హైదరాబాద్ ఏప్రిల్ 05(సిద్దిపేట పవర్):**

పుట్టింది ఇండియాలో.. పెరిగింది అమెరికాలో.. ప్రస్తుతం బేగంపేట్ లో నివాసం.. ఇండియాకు తిరిగి వచ్చిన అనంతరం ముంబైలో చేసిన ఉద్యోగంతో జోరుగా పరిచయాలు ఏర్పడ్డాయి. అక్కడే డ్రగ్స్ అలవాటు పడ్డాడు. ఇంకేముంది.. డ్రగ్స్ తీసుకునే వ్యక్తి నుంచి డ్రగ్స్ అమ్మకం వ్యక్తిగా ఎదిగాడు. తేజస్ కట్ట (29) అనే వ్యక్తికి అమెరికా పౌరసత్వం ఉంది. ఇండియాలో పుట్టినటువంటి తేజస్ కట్ట వన్ ఇయర్ ఉండగానే తల్లిదండ్రులతో పాటు అమెరికాకు వెళ్లాడు అమెరికాలో పౌరసత్వం కూడా ఉంది. చివరకు ఏమైందో తెలియదు కానీ.. కొడుకు బేగంపేట్ లో తల్లిదండ్రులు మరోచోట నివాసముంటున్న పరిస్థితి.

హైదరాబాద్‌కు రాకంటే ముందు ముందు తేజస్ రెండేళ్ల పాటు ముంబైలో ఉద్యోగం చేశాడు. ముంబైలో ఉద్యోగంతో పాటు అన్ని రకాల డ్రగ్స్ ను అలవాటు చేసుకున్నాడు. ముంబై నుంచి హైదరాబాద్‌కు వచ్చి ఇక్కడ రీగాక్స్ అనే కంపెనీలో ప్రస్తుతం ఉద్యోగం చేస్తున్నాడు. తేజస్‌తో పాటు సోహెల్ అహ్మద్ (29) అనే వ్యక్తి కూడా డ్రగ్స్‌కు అలవాటు పడ్డాడు. ఇంకేముంది.. ఈ ఇద్దరు వ్యక్తులు కలిసి డ్రగ్స్ అమ్మకానికి దిగారు. ప్రతి 15 రోజులకు ఒకమారు ముంబైకి వెళ్లి ఈ ఇద్దరు చెరస్, ఎల్ ఎస్ డి బ్లాస్ట్, ఓ జి కుష్ లాంటి డ్రగ్స్ ను ముంబై నుంచి తీసుకువచ్చి హైదరాబాద్‌లోని సన్ సిటీ ప్రాంతంలో అమ్మకాలు జరుపుతూ ఉంటారు. ఈ ఇద్దరికి తాజాగా పోలీసులు పట్టుకున్నారు. పక్కా సమాచారంతో నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

# కోడ్ వర్డ్స్, సీక్రెట్ గ్రూప్స్.. బెట్టింగ్ మాఫియా కొత్త ప్లాన్

- ఐపీఎల్ సీజన్‌తో యువతలో బెట్టింగ్ వ్యసనం పెరుగుతోంది
- వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్‌లో కోడ్ లాంగ్వేజ్‌లో బెట్టింగ్ మాఫియా
- పోలీసుల నిఘా, స్పెషల్ టీంల ఏర్పాట్లతోనూ బెట్టింగ్ ఆగడం లేదు

**హైదరాబాద్ ఏప్రిల్ 05(సిద్దిపేట పవర్):**



ఐపీఎల్ వచ్చిందంటే చాలు.. 45 రోజులు పాటు యువత బెట్టింగ్ ఆడుతూనే ఉంటారు ..బాల్ ..బాల్.. కి బెట్టింగ్ చేస్తూ డబ్బులు పోగొట్టుకునే వాళ్ళు పోగొట్టుకుంటారు.. వచ్చేవాళ్ళకు వస్తేనే ఉంటాయి ..ఆన్లైన్ బెట్టింగ్లపై నిఘా ఉండడంతో ఇప్పుడు వాట్సాప్ లో టెలిగ్రామ్ లో బెట్టింగ్లో మొదలయ్యాయి.. బెట్టింగ్ మాఫియా చిన్న గ్రూపులను తయారుచేసి ఆ గ్రూపుల ద్వారా బెట్టింగ్ ఆడిస్తుంది ..స్థాయిని బట్టి గ్రూపులు ఏర్పాటు చేసి పెట్టి నిర్వహిస్తది. జాతీయ అంతర్జాతీయ స్థాయి నుంచి గల్లి వరకు బెట్టింగ్ స్వేచ్ఛగా నడుస్తుంది. బెట్టింగ్ మాఫియాని కంట్రోల్ చేసేందుకు అటు పోలీసులు నానా ప్రయత్నాలు చేస్తున్నారు బెట్టింగ్ అనేది లేకుండా చేయాలని ప్లాన్ చేస్తున్నారు కానీ మాఫియా మాత్రం వాట్సాప్ టెలిగ్రామ్ ఇంస్టాగ్రామ్ లో కోడ్ భాషల్లో ఈ బెట్టింగులు నిర్వహిస్తుంది. ఎవరైతే బెట్టింగ్ పాలుపంచుకుంటున్నారో వాళ్లకు డైరెక్టుగా లింకులు వస్తున్నాయి ..అదే మాదిరిగా బెట్టింగ్ ఆడుతున్న వారికి వాట్సప్ గ్రూపులో యాడ్ అయిపోతున్నారు ..టెలిగ్రామ్ లో లెక్కలేనంత లిమిట్స్ లేకపోవడంతో అందులో చాలామంది ఆడ్ అవుతున్నారు ..గుట్టు గా పర్సన్ టు పర్సన్ నడుస్తున్న ఈ బెట్టింగ్ వ్యవహారం చేసేందుకు అధికారులు సైతం తీవ్ర ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు.. హాట్ ఫేవరెట్ గా ఉన్న జట్లపైన ఈ డబ్బులు మరీ ఎక్కువగా పెట్టేస్తున్నారు. చాలామంది అప్పులు చేసి మరీ బెట్టింగ్ ఆడుతున్నారు.. బెట్టింగ్ మాఫియాని కట్టడి చేయడానికి అధికారులు ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేశారు అయినప్పటికీ కూడా బెట్టింగ్ కంట్రోల్ లోకి రాకపోగా విపరీతమైపోయింది..

జట్టు.. కెప్టెన్ … ఓవర్ ..సిక్స్ లు ఫోర్లు గ్రౌండ్ ఇలా ఒకటేమిటి క్రికెట్లో ఉన్న అన్నిటి మీద బెట్టింగ్ నడుస్తుంది.. పట్టణం, పల్లె అనే తేడా లేకుండా జోరుగా సాగుతోంది. జూదం వ్యసనంలా మారి జేబులు ఖాళీ చేస్తోంది. క్రికెట్, ఆటగాళ్లపై అభిమానం హద్దు మీరి యువతలో వ్యసనంగా మారుతోంది. ఆటను చూసి ఆనందించాల్సి పోయి ఏకంగా బెట్టింగ్‌కు పాల్పడుతూ ఇల్లు గుల్ల చేసుకుంటున్నారు. వేలాది రూపాయలు బెట్టింగ్ కాస్తూ కొందరు యువకులు అప్పుల పాలవుతున్నారు. ఈ బెట్టింగ్ వ్యవహారం పట్టణ ప్రాంతాల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాలకూ చేరింది. బెంగళూరు రాయల్ చాలెంజ్, గుజరాత్ టైటాన్స్ జట్లపై పది వేలు పోయినయిరా. ఆర్సీబీ గెలుస్తుందని పది వేలు బెట్టింగ్ పెట్టిన జీటీ గెలిచిందిరా. నా డబ్బులే కాదురా పది మందివి ఆర్సీబీ గెలుస్తుందని పది వేల చొప్పున బెట్టింగ్ పెటినం. అందరి డబ్బులు పోయినయ్.." ఇదీ ఇద్దరు యువకుల మధ్య జరిగిన ఫోన్ సంభాషణ. ఐపీఎల్ బెట్టింగ్ జోరుగా సాగుతుందనడానికి వీరి సంభాషణే ఉదాహరణగా చెప్పొచ్చు. మ్యాచ్‌కు ముందుగానే జట్టు బలాలను అంచనా వేస్తూ బెట్టింగ్‌కు పాల్పడుతున్నారు. కొందరు అభిమాన కెప్టెన్లపై నమ్మకంతో బెట్టింగ్‌కు దిగుతుండగా.. మరికొందరు జట్టులోని క్రీడాకారులు ఆటతీరుపై బెట్టింగ్‌లు కాస్తున్నట్లు తెలిసింది. ఒక్కోసారి వారి అంచనాలు తారుమారై నష్టపోతున్నట్లు తెలిసింది.

బెట్టింగ్ చెల్లింపులు అన్నీ ఫోన్ పే ద్వారానే సాగుతున్నాయి. బెట్టింగ్‌లో పాల్గొనే వ్యక్తులు మధ్యవర్తికి ఫోన్ పే ద్వారా డబ్బులు పంపిస్తున్నారు. ఏ జట్టు గెలిస్తే ఆ జట్టు తరపున బెట్టింగ్ కాచిన వ్యక్తికి మధ్యవర్తి డబ్బులు చెల్లించే విధంగా ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నారని సమాచారం. అధికారులు స్పందించి బెట్టింగ్‌లకు కళ్లెం వేయాల్సిన అవసరం ఉంది. లేదంటే మే నెల 25న జరిగే ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ వరకు బెట్టింగ్‌ల జోరు కొనసాగే అవకాశాలున్నాయి.. ఇప్పటికే చాలామంది బెట్టింగ్ యాప్లలో డబుల్ పెట్టి పోగొట్టుకున్నారు.. కొంతమంది యువకులు ఆత్మహత్య చేసుకున్నారు.. కొందరు తీరని ఆర్థిక నష్టాల్లో కోరుకొని పోయారు ..అయితే ఈ బెట్టింగ్ యాప్లు కావచ్చు బెట్టింగ్లకు పాల్పడవద్దని పోలీసులు సూచిస్తున్నారు.. బెట్టింగ్ అంతా కూడా మాయ అని దాని ఉచ్చులో పడవద్దు అని అధికారులు చెప్తున్నారు..

# కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు మజ్లిస్‌కు బానిసలు..

- హైదరాబాద్ ను రక్షించుకోవాల్సిన అవసరం ఉంది
- హైద్రాబాద్ ను మజ్లిస్ పార్టీ కి అప్పగించారు
- మజ్లిస్ పార్టీ కి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు

**హైదరాబాద్ ఏప్రిల్ 05(సిద్దిపేట పవర్):**

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఓటర్లు తమ ఓటును ఆత్మసాక్షిగా వినియోగించాలని కోరారు. మజ్లిస్ పార్టీకి ఓటు వేస్తే ప్రజలు క్షమించరనిదని హెచ్చరించారు. మజ్లిస్ మద్దతు కోసమే బీఆర్ఎస్ పోటీ చేయడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను వేర్వేరుగా చూడాల్సిన అవసరం లేదని, ఇవి రెండు కాదు ఒకటేనని స్పష్టం చేశారు. బీజేపీ నుంచి వెళ్లిపోయిన నేతలకు కూడా విజ్ఞప్తి చేస్తూ బీజేపీకి ఓటు వేయాలని కోరారు. అన్ని పార్టీలకు చెందిన కార్పొరేటర్లు బీజేపీకి మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అనంతరం కేంద్ర మంత్రి కిషన్ కుమార్‌రెడ్డి జగ్జీవన్ రామ్ గురించి మాట్లాడారు. "మంచి విద్యావేత్త, మానవతా వాది జగ్జీవన్ రామ్. రాజకీయాల్లో ప్రత్యేక స్టానాన్ని సంపాదించుకొని ఉప ప్రధాని మంత్రి వరకు ఎదిగారు. ఎమర్జెన్సీ లో ఇందిరా గాంధీ కి వ్యతిరేకంగా బయటకు వచ్చారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని స్పూర్తి గా తీసుకొని అందరికీ హక్కుల కోసం కృషి చేసిన వ్యక్తి. 1977 లో తన పార్టీ నీ జనతా పార్టీ లో విలీనం చేశారు. ఆయనను ప్రధానిగా ప్రకటించి 1980 లో బీజేపీ ఎన్నికలకు వెళ్ళింది… కానీ దురదృష్టవశాత్తు కాంగ్రెస్ అడ్డుకుంటుంది. ఆయన్ను ప్రధాని కాకుండా అడ్డుకున్నది దుర్మార్గ కాంగ్రెస్ పార్టీ.ఆయన ఆలోచన విధానం తో కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసే అంకిత భావం తో మోడీ ప్రభుత్వం పని చేస్తుంది. ఆయనతో పాటు కల్సి కూర్చునే అవకాశం ఒక విద్యార్థి నేతగా నాకు 1978 లో వచ్చింది.. నా రాజకీయ ప్రస్థానం అయన సభతోనే ప్రారంభం అయింది." అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# మైనారిటీలపై కాంగ్రెస్ కపట ప్రేమ..

**నేషనల్‌బ్యూరో ఏప్రిల్ 05(సిద్దిపేట పవర్):**

వక్ఫ బోర్డు బిల్లుపై పార్లమెంటులో రాహుల్ గాంధీ వెన్నుచూపారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఓ జాతీయ మీడియా సంస్థతో ఆమె మాట్లాడారు. మైనారిటీలపై కాంగ్రెస్ కపట ప్రేమ చూయిస్తుందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా మైనారిటీల హక్కులను కాలరాసి కీలకమైన వక్ఫ చట్ట సవరణ బిల్లుపై చర్చలో లోక్ సభలో ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ మాట్లాడకపోవడం దారుణమన్నారు. ప్రియాంక గాంధీ అతి ముఖ్యమైన ఈ బిల్లు సమయంలో పార్లమెంటుకు హాజరు కాకపోవడం అత్యంత దారుణమని విమర్శించారు.

భారతదేశంలోని కోట్లది మంది ప్రజలకు సంబంధించిన అంశంలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడకపోవడం ఏమిటి? అని ప్రశ్నించారు. కేవలం ఎన్నికల సమయంలోనే వీళ్లకు మైనారిటీలు గుర్తొస్తారా? అని నిలదీశారు. దేశంలోని మైనారిటీలను కాపాడుతామని ప్రగల్బాలు పలికే రాహుల్ గాంధీ వక్ఫ బిల్లుపై చర్చలో ఎందుకు మాట్లాడలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని దేశమంతా తిరుగుతున్న రాహుల్ గాంధీ, మైనారిటీల హక్కులను కాలరాసే వాక్ఫ చట్ట సవరణ బిల్లు పై ఎందుకు మాట్లాడలేదని అడిగారు.కాగా.. మోడీ సర్కారు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వక్ఫ (సవరణ) బిల్లు-2025ను లోక్‌సభ, రాజ్యసభలు ఆమోదించాయి. లోక్‌సభలో బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 ఓట్లు వేశారు. అంతకుముందు మంగళవారం.. మధ్యాహ్నం 12 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల దాకా వాడీవేడీగా చర్చ కొనసాగింది. ముస్లింల ప్రయోజనాలను దెబ్బతీయడానికి మోడీ ప్రభుత్వం కుట్ర పన్నిందని విపక్షాలు మండిపడ్డాయి. ఈ సమావేశాలకు సోనియా గాంధీ దూరంగా ఉన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరైనప్పటికీ ఈ బిల్లుపై ఏం మాట్లాడలేదు. ఈ అంశాన్ని తాజాగా ఎమ్మెల్సీ కవిత లేవనెత్తారు.

# కాంగ్రెస్ ఎంత చెప్పినా అవి మోడీ బియ్యమే

**హైదరాబాద్ ఏప్రిల్ 05(సిద్దిపేట పవర్):**

కాంగ్రెస్ పార్టీపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. దళితులను అవమానించే పార్టీగా కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోయిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ లాంటి గొప్ప దళిత నాయకులను అడుగడుగునా అవమానించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. ఇందిరా గాంధీ నేతృత్వంలో దళితుడు ప్రధాని అవతాడన్న పరిస్థితి ఏర్పడుతుందని భయపడి దేశంలో ఎమర్జెన్సీ ప్రకటించారని బండి సంజయ్ ఆరోపించారు. "దళితులకు నిజంగా అండగా నిలిచే పార్టీ ఏదో ప్రజలు ఆలోచించాలి," అని పిలుపునిచ్చారు.

మోడీ బియ్యం విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాని మోడీ బియ్యం పంపిణీకి ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు ఖర్చు పెడుతున్నారని, అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ప్రజలకు అది సక్రమంగా అందించడంలో విఫలమవుతోందని వ్యాఖ్యానించారు. "మోడీ బియ్యం కోసం ప్రజలు బారులు తీరాల్సిన పరిస్థితి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ పెళ్లికి వెళ్లి మంగళహారతులు పెట్టినట్టు వ్యవహరిస్తోంది," అంటూ ఎద్దేవా చేశారు.

# మార్చి 2026 నాటికి దేశంలో మావోయిస్టులు లేకుండా చేస్తాం..

**నేషనల్‌బ్యూరో ఏప్రిల్ 05(సిద్దిపేట పవర్):**

2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్టుల నుంచి విడిపిస్తామని మరోసారి కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. బస్తర్ పాండు కార్యక్రమంలో జరిగిన సభలో షా ప్రసంగిస్తూ.. బస్తర్‌లో మావోయిజం అంతమయ్యే దశలో ఉందని, వచ్చే ఏడాది నాటికి భారతదేశంలో "లాల్ ఆతంక్" పట్టు నుంచి విముక్తి చేయడానికి బీజేపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన చెప్పారు.గత మూడు నెలల్లో 521 మంది నక్సల్స్ లొంగిపోయారని, 2024లో మొత్తం 881 మంది నక్సల్స్ లొంగిపోయానని చెప్పారు. లొంగిపోయే వారికి జనజీవన స్రవంతిలోకి తీసుకుంటామని అమిత్ షా హామీ ఇచ్చారు. అదే విధంగా ఆయుధాలు చేతపట్టిన వారు భద్రత దళాలను ఎదుర్కుంటారని హెచ్చరించారు. బస్తర్ ఇకపై భయానికి చిహ్నం కాదని, భవిష్యత్తుకు చిహ్నమని అన్నారు. గతంలో రాజకీయ నాయకులు ఈ ప్రాంతాన్ని సందర్శించకుండా, అభివృద్ధిని అడ్డుకున్నారని ఆయన విమర్శించారు. ఇక్కడ నాయకులు ప్రసంగాలు చేయకుండా ఆపేవారు, ముఖ్యమంత్రి వెళ్లవద్దని చెబుతారు, కానీ ఇప్పుడు మేము 50,000 మంది ఆదివాసీ సోదరులు, సోదరీమణులతో రామనవమి, అష్టమిని జరుపుకుంటున్నామని ఆయన చెప్పారు. అమిత్ షా పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, ఉపముఖ్యమంత్రి విజయ్ వర్మ షా కూడా హాజరయ్యారు. క్యాబినెట్ మంత్రులు కేదార్ కశ్యప్, రాం విచార్ నేతమ్, బీజేపీ స్టేట్ ప్రెసిడెండట్ కిరణ్ సింగ్ హాజరయ్యారు.

# అదే సరైన జడ్జిమెంట్

- నా భార్యను ఎన్‌కౌంటర్ చేయండి.. అదే సరైన న్యాయం
- పిల్లలకు విషం పెట్టి చంపి తాను ఆత్మహత్యయత్నం నాటకం ఆడింది
- పిల్లలు చనిపోయారని చెప్తే.. నా భార్య కంటి నుంచి చుక్క నీరు కూడా రాలేదు

**హైదరాబాద్ ఏప్రిల్ 05(సిద్దిపేట పవర్):**


కొన్ని రోజుల క్రితం ముగ్గురు పిల్లలను కన్న తల్లే కర్కశంగా చంపిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. అమీన్‌పూర్ లో రజిత, చెన్నయ్య దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. వీరి సంసారంలో గెట్ టు గెదర్ పార్టీ చిచ్చుపెట్టింది. పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి వెళ్లిన రజిత టెన్త్ క్లాస్ లో తనతోపాటు చదువుకున్న శివతో పాత పరిచయానికి బీజం పడింది. ఇంకేముంది.. భర్త అంటే ఇష్టం లేని రజిత శివతో చనువు పెంచుకుంది. కొంత కాలం నుంచి అక్రమ సంబంధం కొనసాగుతోంది.

తన జీవితాన్ని శివతోనే గడపాలని నిర్ణయించుకున్న రజిత తనను పెళ్లి చేసుకోవాలని శివను కోరింది. అయితే పిల్లలను చంపేసి వస్తే పెళ్లి చేసుకుంటానని శివ రజితకు సలహా ఇచ్చాడు. తాను కోరుకున్న జీవితం దక్కాలంటే పిల్లలను భర్తను అడ్డుతొలగించుకోవాని నిర్ణయించుకుంది. ఓ రోజు రాత్రి పిల్లలకు ఊపిరాడకుండా చేసి చంపేసింది. ఆ తర్వాత తనకు కడుపునొప్పి వస్తుందని నాటకం ఆడింది. వెంటనే భర్త చెన్నయ్య ఆమెను హాస్పిటల్ కు తీసుకెళ్లాడు. పిల్లలు ఎలా చనిపోయారో తెలియక చెన్నయ్య కన్నీరు మున్నీరుగా విలపించాడు. అయితే మొదట చెన్నయ్య మీదనే అనుమానం వ్యక్తం చేశారు. కానీ పోలీసులు రంగంలోకి దిగి తమదైన స్టైల్లో విచారణ చేపట్టగా రజిత అసలు బాగోతం వెలుగులోకి వచ్చింది.

ప్రియుడు శివతో కలిసి జీవించేందుకు తానే పిల్లలను చంపినట్లు పోలీసుల విచారణలో తెలిపింది. దీంతో పోలీసులు రజితను, ప్రియుడు శివను అరెస్ట్ చేశారు. ఇదిలా ఉంటే భర్త చెన్నయ్య తన పిల్లల మృతిని జీర్ణించుకోలేకపోతున్నాడు. దిక్కులు పిక్కటిల్లేలా రోదిస్తున్నాడు. నన్ను చంపి నా పిల్లల్ని వదిలిపెట్టినా బాగుండేది అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. చెన్నయ్య మాట్లాడుతూ.. నాకు నా భార్యకు 20 ఏళ్ల తేడా ఉంది.. నా భార్య నన్ను కొన్ని నెలలుగా మునగ చెట్టు ఎక్కించి భజన చేసింది.. నన్ను రెండో పెళ్లి చేసుకోవడానికి నా ఆస్తి ఆమె పేరు మీద రాస్తేనే చేసుకుంది..

శివకుమార్ ని కలిసిన తర్వాత నుంచి నా భార్య ప్రవర్తనలో మార్పు వచ్చింది.. పిల్లలకు విషం పెట్టి చంపి తాను ఆత్మహత్యయత్నం నాటకం ఆడింది.. పిల్లలు చనిపోయారని చెప్తే..నా భార్య కంటి నుంచి చుక్క నీరు కూడా రాలేదు.. నా భార్య నన్ను క్షమించమని కోరితే మన్నించే ప్రసక్తే లేదు.. నా భార్యకు చావే శరణ్యం చంపేయండి లేదంటే మరణశిక్ష విధించండి.. నా భార్యను ఎన్‌కౌంటర్ చేయండి.. అదే సరైన న్యాయం అంటూ చెన్నయ్య పోలీసులను కోరాడు.

# ఆదిలాబాద్‌లో విమానాశ్రయం ఏర్పాటుకు మరో ముందడుగు



No.6(9)2024/D(Air-II)/VIP/RM/2025
04th Apr, 2025

Dear Shri G. Kishan Reddy ji,

Please refer to your letter dated 29.01.2025 regarding establishment of a full-fledged Air Force Station at Adilabad, Telangana.

The matter has been examined. It has been informed that the Indian Air Force airfield in Adilabad is envisaged to be developed by Indian Air Force as a training establishment in future. Ministry of Defence is ready for developing the existing Indian Air Force airfield of Adilabad as a Joint User Airfield and to provide necessary assistance in this matter.

With regards,

Yours sincerely,

(Rajnath Singh)

Shri G. Kishan Reddy

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవకు సానుకూల ఫలితం
- వాయుసేన, పౌర విమానయాన సేవలకు పచ్చజెండా
- ప్రధాని, రక్షణమంత్రికి కిషన్‌రెడ్డి కృతజ్ఞతలు

**హైదరాబాద్ ఏప్రిల్ 05(సిద్దిపేట పవర్):**

విమానాశ్రయం ఏర్పాటు కోసం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఆదిలాబాద్ వాసుల కలలు త్వరలోనే ఫలించబోతున్నాయి. ఆదిలాబాద్‌లోని రక్షణశాఖకు సంబంధించిన వైమానిక విమానాశ్రయంలో పౌర విమానయాన సేవలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. శుక్రవారం ఈ మేరకు రాజ్‌నాథ్ సింగ్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాశారు. కీలకమైన ఆదిలాబాద్ విమానాశ్రయంలో వాయుసేన శిక్షణ సంస్థను ఏర్పాటు చేయబోతున్నామని, దీంతోపాటు.. పౌర విమాన సేవల కోసం ఉమ్మడి కార్యాచరణ చేపట్టేందుకు సానుకూలంగా ఉన్నట్లు స్పష్టం లేఖలో చేశారు.

స్థానిక ప్రజలు, నాయకుల నుంచి కొంతకాలంగా వస్తున్న విజ్ఞప్తుల నేపథ్యంలో రాజ్‌నాథ్ సింగ్ కి 29 జనవరి, 2025 నాడు కిషన్‌రెడ్డి లేఖ రాశారు. వ్యక్తిగతంగా కలిసి ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించిన భూములను ప్రజావసరాలకు సద్వినియోగం చేసేలా చొరవ తీసుకోవాలని కోరారు. దీనిపై రక్షణ శాఖ అధికారులతో చర్చించిన తర్వాత సానుకూల నిర్ణయాన్ని తెలియజేస్తూ.. 4 ఏప్రిల్, 2025 (శుక్రవారం) కిషన్‌రెడ్డికి లేఖరాశారు. రాజ్‌నాథ్ సింగ్ సానుకూల స్పందనను కిషన్‌రెడ్డి హృదయపూర్వకంగా స్వాగతించారు. ఇందుకుగానూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

ఈ నేపథ్యంలో కిషన్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. పత్తి వ్యాపారానికి, ఇతర వ్యవసాయ ఉత్పత్తులకు ఆదిలాబాద్ ప్రధానమైన కేంద్రంగా ఉందన్నారు. దీంతో ఆదిలాబాద్‌తో పాటుగా చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలనుంచి.. విమానాశ్రయాన్ని తెరిపించే విషయంలో చొరవతీసుకోవాలని దశాబ్దాలుగా డిమాండ్ వినిపిస్తోందని స్పష్టం చేశారు. దీనిపై తాను 7 జూలై, 2022 నాడు, 15 ఫిబ్రవరి, 2023నాడు నాటి ముఖ్యమంత్రికి లేఖలు రాసిట్లు చెప్పారు. ఐదేళ్లుగా ఈ విషయంపై పదే పదే ప్రస్తావించినా.. రాష్ట్ర ప్రభుత్వం సహకరించలేదన్నారు. అటు, ప్రజల డిమాండ్‌కు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే విమానయాన సేవలను ప్రారంభించేందుకు అవసరమైన ప్రక్రియను ప్రారంభిస్తామని 6 అక్టోబర్, 2021 నాడు నాటి పౌరవిమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ముఖ్యమంత్రికి లేఖ రాసినట్లు గుర్తు చేశారు. కానీ దీనికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పందన కరువైందని విమర్శించారు.

ఇటీవలే వరంగల్ విమానాశ్రయానికి అనుమతులు లభించడంతో.. విమానాశ్రయం ఏర్పాటుకు అవసరమైన భూసేకరణను రాష్ట్ర ప్రభుత్వం త్వరగా పూర్తిచేసి ఇస్తే.. ఇతర మౌలికసదుపాయాల నిర్మాణ పనులు కూడా వేగవంతం చేసేందుకు వీలవుతుందని కిషన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. తద్వారా వీలైనంత త్వరగానే.. వరంగల్ ప్రజల స్వప్నం సాకారం కానుందని సంతోషం వ్యక్తం చేశారు. గతనెలలో.. వరంగల్ విమానాశ్రయం ఏర్పాటు, ఇందుకు సంబంధించిన పురోగతి తదితర విషయాలను తాను, రామ్మోహన్ నాయుడు సంయుక్త మీడియా సమావేశంలో వెల్లడించిన సంగతి తెలిసిందే.



## టీటీడీ ఛైర్మన్‌కు కేంద్ర మంత్రి బండి సంజయ్ లేఖ

**సిద్దిపేట పవర్:** టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ లేఖ రాశారు. దేశవ్యాప్తంగా ధర్మ ప్రచారంతో పాటు హిందూ దేవాలయాల నిర్మాణ అభివృద్ధికి టీటీడీ చేస్తున్న కృషిని అభినందిస్తూ ఈ లేఖ రాశారు. ధూపదీపనైవేద్యాలకు నోచుకోని అనేక దేవాలయాలను టీటీడీ ఆదుకోవడం గొప్ప విషయమని ప్రశంసించారు. కరీంనగర్‌లో చేపట్టిన టీటీడీ ఆలయ నిర్మాణానికి తగిన సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే 2023లో కరీంనగర్‌లో టీటీడీ ఆలయ నిర్మాణానికి అనుమతి లభించిందని, అదే ఏడాది మే 31న కరీంనగర్‌లోని 10 ఎకరాల భూమిలో భూమి పూజ కూడా జరిగిందని గుర్తు చేశారు. అయితే ఆ రోజు నుంచి నేటివరకు నిర్మాణం దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టీటీడీ ఆలయ నిర్మాణాన్ని ఆసక్తిగా ఎదురుచూస్తున్న కరీంనగర్ సహా పొరుగు జిల్లాల హిందూ భక్తుల ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకుని, ఆలయ నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన కొనసాగించేలా తగిన చర్యలు తీసుకోవాలని బండి సంజయ్ కోరారు.



## కేతకి ఆలయాన్ని సందర్శించిన

# తెలంగాణ హైకోర్టు జడ్జిలు

**సిద్దిపేట పవర్:** దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగం కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయాన్ని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జిలు జస్టిస్ అనిల్ కుమార్ జూకంటి, జస్టిస్ పి. శ్రీసుధ శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా జడ్జిలకు ఆలయ రాజగోపురం వద్ద ఆలయ అర్చకులు మంత్రోచ్చారణ, మంగళ వాయిద్యాలు మధ్య పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలోని అమృత గుండంలో పాదాచారణ చేసి గర్భగుడిలోని పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి వారికి అభిషేకం, మంగళహారతి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం జడ్జీలకు ఆలయ కార్యనిర్వాహణ అధికారి శివ రుద్రప్ప పూలమాల శాలువాతో సన్మానించి స్వామివారి ప్రసాదంతో పాటు చిత్రపటాన్ని అందజేశారు. జడ్జిల వెంట సంగారెడ్డి జిల్లా జడ్జి




భవాని చంద్ర, జహీరాబాద్ జడ్జి శ్రీధర్, ఆర్డీవో రామ్ రెడ్డి, డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, స్థానిక తహసీల్దార్ తిరుమలరావు, ఆర్ఐ రామారావు, శేఖర్ పటేల్ లు ఉన్నారు.



# బీసీలంటే చిన్నచూపా..

## మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటులో జాప్యమెందుకు..

**సిద్దిపేట పవర్:** కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలంటే చిన్నచూపా అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటులో జాప్యమెందుకని నిలదీశారు. శనివారం ఉదయం తన నివాసంలో బీసీ సంఘాల నాయకులతో కలిసి పూలే విగ్రహ సాధన దీక్ష పోస్టర్ ఆవిష్కరించారు. ఈనెల 8న ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న విగ్రహ సాధన దీక్షకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అణచివేత, పీడన, అంటరానితనం లాంటి రుగ్మతలపై జీవితాంతం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని.. ఆయన విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేసి గౌరవించుకుందామని తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పలు సందర్భాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని గుర్తు చేశారు. అయినా ప్రభుత్వం మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహ ఏర్పాటులో ఉద్దేశ్యపూర్వకంగా జాప్యం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజాస్వామ్య పద్ధతిలో ఒత్తిడి పెంచేందుకే విగ్రహ సాధన దీక్ష చేపడుతున్నామని అన్నారు.బీసీలకు స్థానిక సంస్థలతో పాటు విద్య, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేశామని ప్రచారం చేసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. పెంచిన రిజర్వేషన్ల అమలులో కోసం చిత్తశుద్ధితో ప్రయత్నించడం లేదన్నారు. అసెంబ్లీ, కౌన్సిల్‌లో రిజర్వేషన్‌లు పెంచుతూ బిల్లు పాస్ చేసినా కేంద్ర ప్రభుత్వం వద్దకు ఎందుకు అఖిలపక్షాన్ని తీసుకెళ్లడం లేదో సమాధానం చెప్పి తీరాలన్నారు. కేంద్ర వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్తే బీసీ రిజర్వేషన్ల పెంపుపై అన్ని పార్టీలు కేంద్రంపై ఒత్తిడి పెంచుతాయన్న భయంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెనుకంజ వేస్తున్నారని అన్నారు. తన పదవిని కాపాడుకునేందుకు అన్నిరకాలుగా అండగా నిలుస్తున్న ప్రధాని మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి రాజకీయంగా ఎలాంటి ఇబ్బంది రావొద్దన్నదే రేవంత్ ప్రయత్నం అన్నారు. అందుకే అసెంబ్లీలో చేసిన బీసీ రిజర్వేషన్ల పెంపు తీర్మానాన్ని కోల్డ్ స్టోరేజీలోకి పంపేస్తున్నారని వివరించారు. అసెంబ్లీలో పాస్ చేసిన తీర్మానం అమలు చేసే వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వెంట పడుతామని హెచ్చరించారు.




## లోన్ యాప్స్ వేధింపులు భరించలేక సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య..

**సిద్దిపేట పవర్:** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలానికి చెందిన నిమ్మల బోయిన సందీప్ (29) అనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి లోన్ యాప్ ఏజెంట్ల వేధింపులు భరించలేక ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన తీవ్ర విషాదాన్ని కలిగించింది. హైదరాబాద్‌లోని తన నివాసంలో ఫ్యాన్‌కు ఉరేసుకొని అతను ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందిన వెంటనే కుటుంబ సభ్యులు సదాశివనగర్‌కు మృతదేహాన్ని తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు.కుటుంబ సభ్యుల ప్రకారం.. సందీప్ వివిధ క్రెడిట్ కార్డులు, లోన్ యాప్స్ ద్వారా సుమారు 15 లక్షల రూపాయల అప్పు తీసుకున్నాడు. ఆ మొత్తాన్ని స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టగా వరుస నష్టాలు రావడం వల్ల తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. అప్పుల భారం, ఏజెంట్ల నుంచి వచ్చే ఒత్తిడిని తట్టుకోలేక చివరికి తన ప్రాణాలు వదిలాడు. ఐదు నెలల క్రితమే సందీప్ వివాహం అయ్యిందని కుటుంబీకులు తెలిపారు. ఈ ఘటనను జీర్ణించుకోలేని కుటుంబ సభ్యులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు.



## జగ్జీవన్ రామ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తి...

**సిద్దిపేట పవర్:** జగ్జీవన్ రామ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచి ఉంటాయని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి మంత్రి దామోదర రాజనర్సింహ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ... పేద కుటుంబంలో జన్మించిన ఆయన, అత్యున్నత స్థాయికి ఎదిగిన తీరు, దేశ తొలి కార్మిక శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా ఆయన చేసిన నిస్వార్థ సేవ గురించి నేటి తరం పిల్లలు తెలుసుకోవాలన్నారు. సుదీర్ఘ కాలం మంత్రిగా పనిచేసిన జగ్జీవన్ రామ్ సామాజిక సమానత్వం కోసం, దళితుల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని మంత్రి గుర్తు చేశారు. ఆ మహనీయుని ఆశయాలను నెరవేర్చే దిశగా తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సామాజిక న్యాయ సాధనలో భాగంగా ఇప్పటికే బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ చేపట్టామని గుర్తు చేశారు. ఇదే స్ఫూర్తితో ముందుకెళ్తామన్నారు.

## తెలంగాణ భవన్‌లో ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు..

**సిద్దిపేట పవర్:** మాజీ ఉపప్రధాని, దివంగత బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. బీజేఆర్ చిత్రపటానికి శాసన మండలిలో ప్రతిపక్షనేత ఎస్.మధుసుదానా చారి సహా పలువురు బీఆర్ఎస్ నేతలు ఘనంగా నివాళులర్పించారు. జగ్జీవన్ రామ్‌కు భారత రత్న ఇవ్వాలని మధుసూదనా చారి డిమాండ్ చేశారు. రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలకు విరుద్ధంగా పని చేస్తున్నదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల శ్రీనివాస్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, పార్టీ నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడిపై పోక్సో కేసు..

**సిద్దిపేట పవర్:** విద్యా బుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడే విద్యార్థినులను వేధిస్తున్నాడంటూ తల్లిదండ్రులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన ఘటన జగిత్యాలలో చోటుచేసుకుంది. ఓ విద్యార్థిని తల్లిదండ్రులు జగిత్యాల రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడిపై పోక్సో కేసు నమోదైంది. జగిత్యాల రూరల్ మండలం కల్లెడ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో హెచ్ఎం గా విధులు నిర్వహిస్తున్న గంగారెడ్డి అనే ఉపాధ్యాయుడు పదో తరగతి విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ భయ భ్రాంతులకు గురి చేస్తున్నాడని విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు ఆరోపించారు.



## ఎస్ఎల్‌బీసీలో వేగవంతంగా వెంటిలేషన్, మట్టి తవ్వకాల పనులు

**సిద్దిపేట పవర్:** ఎస్ఎల్‌బీసీ లో సొరంగంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. రోజు మాదిరిగానే శనివారం నీటిని డీ వాటరింగ్ చేస్తూ తేలిన మట్టిని బయటకి లోకో ట్రైన్ ద్వారా తరలిస్తున్నారు. ప్రమాదం జరిగిన స్థలం నుంచి 100 మీటర్ల పొడవునా లోపలి భాగంలో కన్వేయర్ బెల్టును పునరుద్ధరించడంతో అక్కడి నుంచి లోపలి వైపునకు శనివారం వెంటిలేషన్ పనులను చేపట్టారు. సహాయక చర్యలపై ప్రత్యేక అధికారి శివశంకర్రెస్క్యూ బృందాల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు.నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమలపెంట గ్రామంలో గల ఎస్ఎల్‌బీసీలో సొరంగంలో జరిగిన ప్రమాదంలో చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు చేపడుతున్న సహాయక చర్యలను వేగవంతం చేసినట్లు, సహాయక చర్యలకు ఆటంకంగా ఉన్న అన్ని పరిస్థితులను అధిగమిస్తూ, నిరంతరాయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన సహాయక బృందాలు పూర్తిస్థాయిలో నిర్విఘ్నంగా సహాయక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.టన్నెల్ లోపల స్టీల్ తొలగింపు పనులు, మట్టి తవ్వకాలు, ఊట నీటిని బయటకు తరలించే ప్రక్రియ, కన్వేయర్ బెల్ట్ ద్వారా మట్టిని టన్నెల్ బయటకు చేరవేసే ప్రక్రియ, సమాంతరంగా జరుగుతున్నట్లు వెల్లడించారు. జీఎస్ఐ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు నిరంతరం టన్నెల్ ప్రమాద ప్రదేశం వద్ద పరిస్థితులను గమనిస్తూ, సహాయక బృందాల ఉన్నతాధికారులకు తగిన సూచనలు, సలహాలు ఇస్తున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం మట్టి తవ్వకాలకు అనుగుణంగా వెంటిలేషన్ ప్రక్రియను ముందుకు కొనసాగిస్తున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో, ఆర్మీ అధికారులు వికాస్ సింగ్, విజయ్ కుమార్, జేపీ కంపెనీ సీనియర్ ప్రాజెక్టు ఇంజనీర్ సంజయ్ కుమార్ సింగ్, సింగరేణి మైన్స్ రిస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్డీఆర్ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, హైడ్రా అధికారి దక్షిణ మధ్య రైల్వే అధికారి రవీంద్రనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్లగొండ

# జిల్లాల ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశం

**సిద్దిపేట పవర్:** బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ, రజతోత్సవ మహాసభ నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల ముఖ్య నేతలతో పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన శనివారం ఎర్రవెల్లి నివాసంలో నిర్వహించిన ఈ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు సిహెచ్ లక్ష్మారెడ్డి, ఎస్ నిరంజన్ రెడ్డి, వీ శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే విజయ్ భాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, గువ్వల బాలరాజు, జైపాల్ యాదవ్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ నేతలు డా. ఆంజనేయ గౌడ్, హనుమంతు నాయుడు, గట్టు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ముఖ్య నేతలు:**



మాజీ మంత్రి పువ్వాడ అజయ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య, బానోత్ మదన్ లాల్, బానోత్ హరిప్రియ నాయక్, రేగ కాంతారావు, మెచ్చా నాగేశ్వర్ రావు, వనం వెంకటేశ్వర రావు, లింగాల కమల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

**ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి నేతలు:**

మాజీ మంత్రి, ఎమ్మెల్యే జి. జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్ర కుమార్, నోముల భగత్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు, బొల్లం మల్లయ్య యాదవ్, బడుగుల లింగయ్య యాదవ్, పార్టీ సీనియర్ నేత విజయసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధిపేట పవర్
తెలుగు దినపత్రిక

06.04.2025
ఆదివారం | హైదరాబాద్




## సామాజిక సమానత్వం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్

- బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్

**సిద్దిపేట పవర్**అ ణగారిన వర్గాల అభ్యున్నతి,సామాజిక సమానత్వం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ అన్నారు.జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా శనివారం సిద్దిపేట బిజెఆర్ చౌరస్తా వద్ద బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి బిజెపి శ్రేణులతో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర ఉద్యమంలో,స్వాతంత్రం వచ్చాక ఆధునిక భారతదేశ నిర్మాణంలోనూ స్ఫూర్తిమంతమైన సేవలు అందించారని కొనియాడారు.కేంద్రంలో 30 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వర్తించి పదవులకు వన్నె తెచ్చిన నాయకుడు అన్నారు.సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘసంస్కర్త అని కీర్తించారు.నేటి తరం యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూది శ్రీకాంత్ రెడ్డి,బాసంగారి వెంకట్,వీరారెడ్డి,తోడుపునూరి వెంకటేశం,అన్నసారం సురేష్,వర ప్రసాద్,బొడ్డు సునీల్,కెమ్మసారం సంతోష్,వేణు,కసనగట్టు సంతోష్,కిష్ణ,ఎయిర్టెల్ వెంకట్,అభి,కనకరాజ్,శివకుమార్,బందరం కనకరాజు,మహేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ చంద్రుడు ఆదర్శనీయుడు..

- హక్కుల కంటే బాధ్యత గొప్పదన్నది రామతత్వం..! కష్టంలో కలిసి నడవాలన్నది సీతాతత్వం..!! "
- గులాబీ జెండా నె తెలంగాణ కు శ్రీరామ రక్ష...
- జిల్లా ప్రజలకి శ్రీ రామనవమి పర్వదిన శుభాకాంక్షలు..
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట పవర్**: శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావు ప్రజలందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శ్రీరామ నవమి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు... హక్కుల కంటే బాధ్యత గొప్పదన్నది రామతత్వం! కష్టంలో కలిసి నడవాలన్నది సీతా తత్వం.. " శ్రీరాముడు కష్టాల్లో మనో నిబ్బరం కోల్పోకుండా ముందుకు సాగి విజయం సాధించారు అని.. శ్రీరామున్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు నడవాలన్నారు.. మానవ అవతారమూర్తులైన సీతారాములు ధర్మసంస్థాపనకు నిలువుటద్దంగా నిలిచారని స్పష్టం చేశారు. శ్రీరాముని అనుగ్రహముతో అన్నిరంగాల్లో పురోభివృద్ధిని సాధించాలని... ఈ యేడు వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు ఆనందం తో పాడి పంటలతో వర్ధిల్లాలని భగవంతున్నీ ప్రార్థిస్తున్నానాని అన్నారు.. కెసిఆర్ నాయకత్వం లో కాళేశ్వరం ప్రాజెక్టు తో మండు టెండల్లో మత్తళ్లు దుంకాయన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలిచి సుభిక్షంగా వర్ధిల్లిందని, తెలంగాణ రాష్ట్రం కు ' గులాబీ జెండా కెసిఆర్ గారే శ్రీరామ రక్ష ' అని అభిలాషించారు.. శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతా రామచంద్ర స్వామి కళ్యాణోత్సవాన్ని వేడుకగా జరుపుకోవాలని.. ప్రజలందరు ఆనందోత్సాహాల మధ్య సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు..



## దేశవ్యాప్తంగా అమిత్ షా మాటలకు నిరసన వ్యక్తం

**సిద్దిపేట పవర్**: అంబేద్కర్ ,మహాత్మా గాంధీ ,రాజ్యాంగాన్ని చేతపట్టుకుని పాదయాత్రగా గ్రామంలో పర్యటించారు.గ్రామ కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు శ్రీ కొమ్మురి ప్రతాప్ రెడ్డి గారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగించేలా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.పార్లమెంట్ సాక్షిగా బీజేపీ కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ప్రధాన మంత్రి మోదీ సమర్థించడం సిగ్గుచేటని,ప్రధాని మౌనం వహించడం పట్ల కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదం దేశంలోని అన్ని రాష్ట్రాలలో పాదయాత్రగా పర్యటిస్తుంది.ఏఐసీసీ,టీపీసీసీ పిలుపు మేరకు ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి శ్రీమతి మీనాక్షి నటరాజన్ గారి సూచనలతో జనగామ జిల్లాలో పాదయాత్ర కార్యక్రమం ప్రారంభమైందని తెలిపారు.జిల్లాలోని అన్ని మండలాల మరియు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పిస్తూ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర చేస్తున్నారని తెలిపారు.రాజ్యాంగం ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని,బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన వారియొక్క నైతిక సామాజిక హక్కుల పరిరక్షణ కోసం రాజ్యంగా అండగా ఉంటుందని అటువంటి రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించే బీజేపీ ప్రభుత్వానికి బీజేపీ నాయకత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత పదేళ్లలో జరగని అభివృద్ధి పనులను,సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక దృష్టితో ఆకునూరు గ్రామంలో ఇప్పటికే 50 లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు.రానున్న రోజుల్లో ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.



## శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన మార్కండేయులు



**సిద్దిపేట పవర్**: శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని బిజెపి మీడియా సెల్ సిద్దిపేట జిల్లా కన్వీనర్ గోనె మార్కండేయులు ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.శనివారం ఆయన సిద్దిపేటలో మాట్లాడుతూ.. శ్రీరామ నవమి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. శ్రీరాముడు కష్టాల్లో ఉన్నప్పుడు మనో నిబ్బరం కోల్పోకుండా ముందుకు సాగి విజయం సాధించారని శ్రీరామున్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు నడవాలన్నారు.శ్రీ సీతా రామచంద్ర స్వామి కళ్యాణోత్సవాన్ని అందరూ కలిసి వేడుకగా జరుపుకోవాలని కోరారు.



## బిజెపి హటావో దేశ్ బచావో

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మీసం మహేందర్ యాదవ్

**సిద్దిపేట పవర్**: జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ అనే నినాదంతో మొదలైన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చిన్నకోడూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మీసం మహేందర్ ఆధ్వర్యంలో మూడవరోజు చిన్న కోడూరు మండల పరిధిలోని ఓబులాపూర్, గోనెపల్లి గ్రామాల్లో జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్లు సిద్దిపేట్ 37 వ వార్డు కౌన్సిలర్ సాకీ బాల లక్ష్మి, ఆనంద్ డిసీసీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షాబుద్దీన్, ముఖ్యఅతిథిగా పిసిసి కార్యదర్శి గంప మహేందర్ రావు సీనియర్ నాయకులు న్యాయవాది జనార్ధన్ రెడ్డి తో కలిసి మాట్లాడారు. భారత రాజ్యాంగంపై బిజెపి నాయకులు చేస్తున్న కుట్రను గ్రామస్థాయి లోనే ప్రతి యువకుడు, ప్రతి పౌరుడు బిజెపి పార్టీని బొంద పెట్టాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సంద బోయిన పరుశురాం, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, వికలాంగుల విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగరాల రాజు, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతిరెడ్డి, ఫిషర్మెన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట్ , మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ యూసఫ్,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఉడత ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్ ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి రాజు,బత్తుల మల్లేశం, నాయకులు జంగిటి బాలరాజ్, బాబుమియా, చెవుల రాజు, గొర్రె వెల్లి మహేష్, లంకల భాస్కర్ , శ్రీనివాస్, మల్లేశం, మాసం శేషు, మృత వేణు, నక్క రాజు, కాల్వ జగన్, ఏగుర్ల రాములు, మండల తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్న మోదీ కాలగర్భంలో కలిసిపోవడం ఖాయం

- రాజ్యాంగాన్ని రచించిన మహోన్నతమైన వ్యక్తిని అవమానించడం తగదు
- సిద్దిపేట పట్టణంలోని 10 11 12 వార్డులో రాజ్యాంగ పరిరక్షణ కై పాదయాత్ర
- సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్



**సిద్దిపేట పవర్**: రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్న మోదీ కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమని సిద్దిపేట నియోజకవర్గ పూజలహరి కృష్ణ సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేటలో ఏఐసిసి ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను 10 11 12 వ వార్డులలో వార్డ్ సలీం చంది శీను సాయి ప్రతాప్ ఇమ్రాన్ అలీ ఆధ్వర్యంలోఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ శనివారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణసిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం ఏర్పడడంతో అధ్యయనం చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అందరి బాగోగులు కోసం రాజ్యాంగాన్ని రచించారు అని అన్నారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తి రాజ్యాంగం రాస్తే ఆ వ్యక్తిని అవమానించేలా కేంద్ర బిజెపి ప్రభుత్వం అవమానం చేస్తున్నది అని అన్నారు. అధికార అహంతో రాజ్యాంగాన్ని కేంద్ర మోదీ ప్రభుత్వం అవహేళన చేస్తున్నది అని అన్నారు. అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదని ప్రజలు త్వరలోనే మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపుతారు అని అన్నారు. రాజ్యాంగాన్ని మనం అందరం కలిసి పరిరక్షించుకోకపోతే మన హక్కులు కూడా కేంద్ర ప్రభుత్వం హరించుకుపోతుంది అని అన్నారు. అన్ని వర్గాల వారితోపాటు మైనార్టీ వర్గానికి కూడా బిజెపి ప్రభుత్వం మోసం చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మల యాదగిరి ముద్దం లక్ష్మి పయ్యావుల ఎల్లం సాకీ ఆనంద్ గంప మహేందర్ రావు పూజలో గోపికృష్ణ వహాబ్ గయాజుద్దీన్ అజ్మత్ సందీప్ యాదవ్ వంశీ సంతోష రజిని ఎల్లవ్వ కావేరి పద్మ బెజ్జన్నీ బి నవాజ్ బైరి సాయి తదితరు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**సిద్దిపేట పవర్**:సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి లో కాంగ్రెస్ నాయకులు కొలిమి మల్లేశం ఆధ్వర్యంలో భారతీయ స్వాతంత్ర్య కార్యకర్త, రాజకీయ నాయకుడు,30 సంవత్సరాలకు పైగా వివిధ శాఖలతో మంత్రిగా పని చేసిన మహా నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఎక్కువ కాలం కేంద్ర క్యాబినెట్ మంత్రిగా పని చేసాడన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు,సంఘ సంస్కర్తభారత మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి మహనీయుడికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ నర్సింగరావు,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు కట్కూరి నర్సయ్య, అల్లం ఎల్లన్న, దండు రాములు, బొల్గం రవి, నాగుల ప్రశాంత్, బాల్ రాజ్ కృష్ణ మూర్తి, నిమ్మ శంకర్ రెడ్డి, పూలూరు మల్లయ్య,కడుపు కనకయ్య, బొల్లం శ్రీను, కడుపు కనకయ్య,కొలిమి మహేష్, దండు శ్రీను,శివ, శేర్వయ్య, వెంకటేష్, కర్ణాకర్,రాజు, నరేష్, కనకయ్య, శ్రీను పాల్గొన్నారు.

## సర్కారు బడిలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు..

**సిద్దిపేట పవర్**: సిద్దిపేట జిల్లా మద్దూరు మండలంలోని లద్నూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా, ఘనంగా సర్కారు బడిలో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సవంతో ఆడుతూ పాడుతూ చిందులు వేశారు. తల్లిదండ్రుల ఆనందానికి అవధి లేకుండా పోయింది. ఉపాధ్యాయులు చేసిన కృషి మరువలేనివని తల్లిదండ్రులు ఉపాధ్యాయులను వారి సేవలను కొనియాడారు. సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పోకల రవీందర్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలకు దీటుగా సర్కారు బడి నడుస్తుందని సర్కారు బడిని బలోపేతం చేసి విద్యార్థుల సంఖ్యను పెంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే ప్రతాప్, కే ఉపేందర్, సిహెచ్ విష్ణుమూర్తి, రంగు రాజమల్లు, జి ఝాన్సీ, కో ఆపరేటివ్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి గారు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి గౌరిగె శారద, ఉన్నత పాఠశాల ఇంచార్జీ ప్రదానోపాధ్యాయులు లక్ష్మీ నర్సయ్య గారు, మాజీ సర్పంచులు దండు సోమక్కసోమయ్య గారు, జీడికంటి సుదర్శనం గారు, వెంకటరమణ రెడ్డి గారు, జీడికంటి సురేష్ గారు, రామడుగు బాల్ రాజు గారు, మరియు మాజీ ఎంపిటిసిలు శ్రీమతి పుష్పబుచ్చిరెడ్డి గారు, సలేంది యాదగిరి గారు, గుజ్జుక సమ్మయ్య గారు, రాపాక సిద్దిరెడ్డి గారు, దాతలు శ్రీ కొండ రాజు, దండు సిద్దిరాజు, మాజీ ఎస్సెమ్సీ చైర్మన్ అన్నోజు భాస్కర్ గారు, సీనియర్ ఉపాధ్యాయులు పి. రామ్మూర్తి గారు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు



## పెన్షన్ సవరణలను ఉపసంహరించాలి.



**సిద్దిపేట పవర్**:కేంద్ర ప్రభుత్వం పౌర సేవల నిబంధనల సవరణల చట్టం పేరిట పాత పెన్షన్ నిబంధనల్లో మార్పు చేయడాన్ని ఉపసంహరించుకోవాలని టిపిటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. సిద్ధిపేట జిల్లా కేంద్రంలో శనివారం మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 202526 ఆర్థిక బిల్లులో భాగంగా గుట్టు చప్పుడు కాకుండా ఈ పౌర సేవల నిబంధనల సవరణ బిల్లు ప్రవేశ పెట్టిందని చెప్పారు. ఈ సవరణ పాత పెన్షన్ (ఓ పి ఎస్) లో కొనసాగుతున్న పెన్షనర్ల జీవితాలకు గొడ్డలిపెట్టు అవుతుందని అన్నారు. తక్షణమే దీనిని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెన్షనర్ల ఆర్థిక భద్రతకు భరోసా లేని కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని(సీపీఎస్ ను) రద్దు చేసి ఉద్యోగులందరికీ పాత పెన్షన్(ఓపీఎస్) అమలు చేయాలనిదేశవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు ఉద్యమిస్తున్న తరుణంలో సిపిఎస్ స్థానంలో ఎలాంటి భద్రత లేని ఏకృత పెన్షన్ పథకం (యుపిఎస్) ప్రవేశపెట్టి గందరగోళానికి గురి చేస్తోందని వాపోయారు. మరో వైపు పాత పెన్షన్ పొందే వారికి కూడా అన్యాయం చేస్తూ అందులో సవరణలు చేస్తోందని అన్నారు.



## జగ్జీవన్ రావు సేవలు మరువలేనివి

**సిద్దిపేట పవర్**: స్వాతంత్ర సమరయోధుడు భారతదేశపు తొలి ఉప ప్రధాని అణగారిన వర్గాల ఆశాజ్యోతి సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా దళిత పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనమైన నివాళులు అర్పించడం జరిగిందని టి.డి.పి.ఎస్ ఫౌండర్ దబ్బెట శ్రీనివాస్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. 30 సంవత్సరాల పాటు మంత్రిగా 20 సంవత్సరాల పాటు ఎంపీగా మొత్తం 50 సంవత్సరాల పాటు పార్లమెంటేన్గా రక్షణ శాఖ మంత్రిగా వ్యవసాయ శాఖ మంత్రిగా పరిశ్రమల శాఖ మంత్రిగా అనేక మంత్రి పదవులు అనుభవించిన బాబు జగ్జీవన్ రావు చిన్నతనం నుండి అంటరానితనాన్ని అనుభవించి ఎన్నో అవమానాలు లోనై ఎన్ని కష్టాలు ఉన్నా ఎన్ని బాధలు ఉన్నా చదివే ఒక ఆయుధంగా భావించి రాజ్యాంగ బద్దంగా దళితులకు మరియు భారత దేశ ప్రజలకు ఎన్నో సేవలు చేసిన మహానుభావులు ఆయన జీవితం మొత్తం పేద ప్రజల కోసమే అంకితం ఇచ్చాడు అందుకే బాబా సాహెబ్ అంబేద్కర్ తో సమానంగా ఆయన విగ్రహాలు వెలిచాయంటే ఒకసారి ఆయనను అర్థం చేసుకోవాలి ఆయన అడుగుజాడల్లో నడవాలని ఆయన ఆశయం కోసం పనిచేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో దళిత పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు అశోక్, అందెల్లీ బాలరాజు, గ్యాదరి హరికృష్ణ పెరిక శ్రీనివాస్ గారు రాజుగారు తదితరులు పాల్గొన్నారు..

## మూడో రోజు కొనసాగిన కాంగ్రెస్ పాదయాత్ర

**సిద్దిపేట పవర్**: సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మూడోరోజు పాదయాత్ర నిర్వహించారు. మండలంలోని తిమ్మాయిపల్లి, భాష గూడెం, కోనాయిపల్లి, వెంకటాపూర్ గ్రామాలలో నిర్వహించిన ఈ పాదయాత్రలో టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి పాల్గొని మాట్లాడుతూ దేశ సంరక్షణ, భారత రాజ్యాంగ సంరక్షణ, ప్రతి భారతీయుడి భాద్యత అన్నారు. బీజేపీ రాజ్యాంగాన్ని మార్చేందుకు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఇందు కోసం కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ పాదయాత్ర లో ఇంచార్జులు బొమ్మల యాదగిరి, పయ్యావుల ఎల్లం యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు తప్పెట శంకర్, బ్లాక్ అధ్యక్షుడు అచ్చిన సత్తయ్య, గాండ్ల రమేశ్, బాగు శ్రీకాంత్ యాదవ్, రాజేశం, తిప్పని రమేశ్, చేర్యాల బాలయ్య, బాలరాజు, మోతెకాని కనకయ్య, బంగారు నర్సింలు, విక్రమ్ రెడ్డి, తిరుపతి యాదవ్ ,శేఖర్ రెడ్డి, రజినీకాంత్, ఘనపురం భాను, నాయకులు, ముస్త్యాల యాదగిరి, తిమ్మాయిపల్లి, భాష గూడెం, కోనాయిపల్లి, వెంకటాపూర్ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సిద్ధిపేట జిల్లాలో వెయ్యి కోట్ల రుణ మాఫీ బకాయి లు...

- సిద్దిపేట నియోజకవర్గం లో సగం మంది రైతు లకు ఋమాఫీ కాలేదు..
- సిద్దిపేట లో మూడు బ్యాంక్ ల రిజనల్ కార్యాలయాలు...
- యూనియన్ బ్యాంక్ సేవలు అమోఘం..
- సిద్దిపేట యూనియన్ బ్యాంక్ ను సందర్శించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.



**సిద్దిపేట పవర్**: సిద్దిపేట లో మూడు రిజినల్ బ్యాంక్ కార్యాలయాలు ఏర్పాటు కావడం సంతోషమని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు అన్నారు.. సిద్దిపేట జిల్లా కేంద్రం లో ఉన్న యూనియన్ బ్యాంక్ రిజనల్ కార్యాలయ బ్యాంక్ ను శుక్రవారం సాయంత్రం సందర్శించారు.. ఈ సందర్భంగా బ్యాంక్ అధికారులతో కాసేపు ముచ్చటించారు.. సిద్దిపేట జిల్లా లో 2023 నాటికీ 2లక్షల 9 వేల 93 క్రాప్ లోన్ అకౌంట్స్ ఉన్నాయని అందుకు 2వేల 26కోట్లు డబ్బులు అవసరం ఉండగా.. ఋణ మాఫీ చేసిన అకౌంట్స్ 1లక్షా 11వేల 386, 938 కోట్ల డబ్బులు నేరుగా రైతు ఖాతాల్లో జమ అయ్యాయి.. అంటే ఇంకా వెయ్యి కోట్ల ఋణ మాఫీ సిద్దిపేట జిల్లాలో ఇవ్వాల్సి ఉంది.. సిద్దిపేట నియోజకవర్గం లో 40 మంది రైతు లకు 20 వేల మంది రైతులకు మాత్రమే ఋణ మాఫీ జరిగిందన్నారు.. అంటే సగం మంది రైతు లకే ఋణ మాఫీ అయిందన్నారు.. వ్యాపారం లెక సెవెంగ్స్ అమౌంట్ కూడా బ్యాంక్ ల్లో తగ్గిందని చెప్పారు.. సిద్దిపేట జిల్లా కేంద్రం కావడం సిద్దిపేట పట్టణ జనాభా పరిధి పెరగడం తో గత ప్రభుత్వం లోనే సిద్దిపేట కు మూడు రిజనల్ బ్యాంక్ లు అందుబాటులోకి తెచ్చామని చెప్పారు.. సిద్దిపేట లో ఎస్ బి ఐ, యూనియన్ బ్యాంక్, గ్రామీణ వికాస్ బ్యాంక్ మూడు బ్యాంక్ ల రిజనల్ కార్యాలయాలు ఇక్కడే ఏర్పాటు చేసుకున్నాం.. దీని ద్వారా నిజామాబాద్ వరంగల్ ప్రాంతలకు వెళ్లే వ్యయప్రయాసలు తగ్గాయి.. రైతు లకు, వ్యాపారస్తులకు ఎంతో మేలు జరుగుతుందని గుర్తు చేశారు.. సిద్దిపేట లో అన్ని రకాలుగా బ్యాంక్ సేవలు అందుబాటులో కి వచ్చాయని.. బ్యాంక్ హబ్ గా సిద్దిపేట మారిందని, సిద్దిపేట లో యూనియన్ బ్యాంక్, ఎస్ బి ఐ ట్రైనింగ్ సెంటర్స్ కూడా పెట్టించమన్నారు.